నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | నవంబర్ 26. 2024 | www.navatelangana.com

మున్సిపల్ చైర్ పర్సన్‌గా కోనేటి పుష్పలత

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్‌గా కోనేటి పుష్పలత నర్సింలు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిం చడం చాలా సంతోషంగాఉందన్నారు. జడ్చర్ల పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రతివార్డ్ ను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొని అభి నందనలు తెలిపారు.

ప్రజావాణిలో అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలి :కలెక్టర్

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై 80 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.సోమవారం ప్రజావాణి లో 80 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ నెల 30 వ తేదీ లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు.సర్వే లో వివరాలు నమోదు చేసుకోని వారు ఉంటే పంచాయతీ కార్యదర్శులు,వార్డ్ అధికారుల ద్వారా మాప్‌అఫ్ రౌండ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరెటరు సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు జడ్పీ సీఈవో వెంకట రెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు, అధికారులు పాల్గొన్నారు.

టైం స్కేల్ కోసం దశల వారి పోరాటాలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కేజీబీవీ,యు,ఆర్.ఎస్ .సర్వశిక్షా ఉద్యోగులకు మినిమం టైం, స్కేల్ సాధన కోసం జరిగే దశల వారి పోరాటాన్ని జయప్రదం చేయాలని యూటీ ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటేష్, కె రవికుమార్ పిలుపునిచ్చారు.గ్రామీణం మండలంలో సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక రూరల్ మండలంలో ఉన్న కేజీబీవీలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు కనీస వేతనాన్ని మంజూరు చేయాలనే ఏకైక డిమాండ్ తో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో దశాలవారి పోరాటం కొనసాగుతుందని పాఠశాల స్థాయి నిరసనలు ఎమ్మెల్యేలకు, వినతి పత్రాలు, జిల్లా స్థాయిలో రిలే నిరాహార దీక్షలు, బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్‌ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య,కేజీబీవీ ఎస్ఓ సువర్ణ, ఉపాధ్యాయులు ప్రమీల, నిరంజనమ్మ, జహేదా బేగం, మల్లిక, విజయలక్ష్మి, భార్గవి వరలక్ష్మి, భవాని, శోభ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ కరాటే లో డ్రాగన్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జడ్చర్ల పట్టణంలో జీకే మాస్టర్ షోటోకాన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 20వ నేషనల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్ షిప్ లో డ్రాగన్ షోటోకాన్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు డ్రాగన్ షోటోకాన్ అర్బన్ అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ ఎస్ కే. మోసీన్ తెలిపారు. సోమవారం ఈ పోటీల్లో కుమితే అండర్-10 విభాగంలో ఆరిఫ్, అండర్-12 విభాగంలో మనోవికాస్, అండర్ -14 లో హర్షవర్ధన్, అండర్ -16 లో సిహెచ్ నవనీత్ బంగారు పతకాలు, శశాంక్ వెండి పతకం, గౌతమ్, పవన్ నాయక్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా అండర్ -10 ఏళ్ల లోపు విభాగంలో ఆరిఫ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ , బ్లాక్ బెల్ట్ అండర్ -16 విభాగం కుమితేలో ఐశా తస్లీమ్ బంగారు పతకం అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో కరాటే మాస్టర్ ఎస్ కే. మోసిన్ సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎంపిటిసి వెంకటరాములు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత

నవ తెలంగాణ- గండీడ్

మండలంలోని రంగారెడ్డిపల్లి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్లనుపోలీస్ స్టేషన్ కు తరలించి యజమానులపై కేసు నమోదు చేశామన్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొనసాగుతున్న కేంద్ర సర్వీసుల అధికారుల పర్యటన

నవతెలంగాణ నవాబ్ పేట

మండల పరిధిలోని తీగల పల్లి గ్రామంలో కేంద్ర సర్వీసుల అధికారులు కంబాలే శరణ్ గోపినాథ్ ఐపీఎస్, కూమార్ సుభాన్ ఐఎఫ్ఎస్, సౌమ్య మిశ్రా ఐఎస్ఎస్,విశాఖ గుప్తా ఐఈఎస్, అశుతోష్ గుప్త ఐపీ,టీఏపీ సోమవారం గ్రామంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు.మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ లో ఎస్సై విక్రమ్ సిబ్బందిని కలిశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్ గ్రామస్తులు నారాయణ, బాలకిష్టయ్య ఆశన్న ,మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ జడ్చర్ల

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మినీ స్టేడియానికి 9 కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ మంజూరు.జడ్చర్ల కేంద్రంలోనీ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న 68th తెలంగాణ స్టేట్ లెవెల్ S.GFU-19 ఫుట్ బాల్ టోర్నమెంట్ (2024-25) కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యార్థులు క్రీడలలో రాణించాలన్నారు.జడ్చర్ల కేంద్రంలోనీ డిగ్రీ కళాశాల మినీ స్టేడియం గ్రౌండ్ కి 9 కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయించానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొనేటి పుష్పలత గారు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజు గౌడ్, ఇంచార్జ్ DIO,MEO మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాలను సందర్శన

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలు, కళాశాలలను కాంగ్రెస్ మైనార్టీ విభాగం నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదులను, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే పలు పాఠశాలల్లో అన్నంలో పురుగులు వచ్చిన సంఘటనలు జరిగాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను కూడా పెంచడం జరిగిందన్నారు.గురు కులాలను సందర్శించిన వారిలో కాంగ్రెస్ మైనార్టీ విభాగం అసెంబ్లీ కోఆర్డినేటర్ షా ఫైసల్, చైర్మన్ ఫక్రుద్దీన్ ఖురేషి, పట్టణ అధ్యక్షులు గులాం అహ్మద్ జహీర్, నాయకులు షేక్ ఫక్రు, మహ్మద్ అక్బర్, మహ్మద్‌బాసిత్,మొయిజ్,మహ్మద్ ఫహీంఖుర్షిద్‌అలీ,అబ్రార్ హుస్సేన్ ఉన్నారు.

మహిళల రక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మిడ్జిల్ : మహిళలకు రక్షణ కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని రోజుకు ఏదో ఒకచోట గిరిజన మహిళలపై అత్యా అత్యాచారాలు జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం హైదరాబాద్ లో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం పరిగి తండకు చెందిన శ్రావ్య అనే విద్యార్థిని ఉన్నత చదువుల కోసం మూసరాంబాగ్ లో తను ఉంటున్న ఇంట్లోనే ఉరి వేసి ఆత్మహత్య గా చిత్రీకరించి పోలీసులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు అన్యాయం చెసే విధంగా ఈ ప్రభుత్వం జరిగిన సంఘటనను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మిడ్జిల్ మండల గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి హనుమంత్ నాయక్, గోవర్ధన్, సిద్ధూ, కళ్యాణ్,మహేష్, లక్ష్మణ్ ,జగన్, చందు, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెలను కలిసిన ధారా భాస్కర్

నవతెలంగాణ- నవాబ్ పేట



తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ప్రజా యుద్ధ నౌక మన గద్దర్ అన్న కుమార్తె వెన్నెల ను ధారా భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గద్దర్ ఫోటో జ్ఞాపికను బహుకరించారు. కాంగ్రెస్ మేధావులకు కళాకారుల కుటుంబాలకు వెన్నంటి ఉంటుందన్నారు.

యాసంగి సాగులో

ఐదు లక్షల ఎకరాలు

- ఖరారు కాని రబీ ప్రణాళిక
- అందని పంట రుణాలు
- వరి, వేరుశనగ పంటలే అధికంగా సాగయ్యే అవకాశం
- మార్కెట్‌లో దొరకని మేలురకం విత్తనాలు
- సాంప్రదాయ విత్తనాల వైపు రైతుల చూపు
- నాసిరకం విత్తనాలపై అధికారుల నియంత్రణ కరువు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వానకాలంలో ఈసారి ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు.పత్తి ఎకరాకు 16 నుంచి 20 క్వింటాళ్ల రావాల్సి ఉండగా ఐదు క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు.దీంతో కాయలు ఉండగానే పత్తిని తొలగించి వేరుశనగ, వరి, మొక్క పంటలను సాగు చేయడానికి సిద్ధమౌవుతున్నారు.రబీలో పెద్దమొత్తంలో సాగయ్యే నాగర్‌కర్నూల్‌లో ఈసారి 3.25 లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగవుతాయి.అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి విత్తనాలు, ఎరువులు, యంత్ర సామాగ్రిని సమకూరిస్తే.. సాగు మరింత పెరిగే అవకా శాలున్నాయి. వనపర్తిలో 2.75 లక్షలు గద్వాలలో 2.80 వేల ఎకరాలు సాగు అయ్యే అవకాశాలున్నాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కలిపి మరో మూడు లక్షల ఎకరాలు సాగు అవుతాయి. గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేటలో మాయి పంటలు అధికంగా సాగు చేస్తారు. శనగలు, ఉలువలు, పెసర, పప్పు శనగ, కుసుమ నువ్వులు వంటి పంటలు అధికంగా సాగు చేస్తారు. నల్లరేగడి ఉన్న భూముల్లో అధిక తేమ ఉండటం వల్ల స్వల్ప తేమకే ఈ పంటలు సాగువుతాయి. అందుకే ఆరుతడి గాకుండా తేమకు పండే పంటలనే నల్లభూముల్లో సాగు చేస్తారు.

ఖరీఫ్ ముగిసింది యాసంగి సాగుపై రైతులు దృష్టి సారించారు. ఇప్పటికే దుక్కులు సిద్ధం చేసుకొని విత్తనాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. ముఖ్యంగా జిల్లాలో అత్యధికంగా వరి, వేరుశనగ పంటలు సాగవుతాయి. రబీ సాగుకు అవసరమైన వంగడాలు మార్కెట్‌లో అందుబాటులో లేవు. లాభసాటిగా ఉండే వేరుశనగ వంగడాన్ని పాలెం పరిశోధనాలయంలో తయారు చేశారు. ఇప్పటి వరకు విత్తనాలు మార్కెట్‌లోకి రాలేదు.దీంతో వేరుశనగ, వరిసాగు చేసే రైతులు సాంప్రదాయ విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. లాబదాయకమైన విత్తనాలను అందుబాటులో ఉంచకపోవడంతో పాటు నాసిరకం విత్తనాలను నియంత్రణ చేయడం లేదని అధికారులపై విమర్శలు వస్తున్నాయి.ముఖ్యంగా రుణమాఫి కాని రైతులకు బకాయిలు ఉన్నాయన్న నేపంతో పంట రుణాలు సైతం ఇవ్వడం లేదు.ఇప్పటికైనా యాసంగి సాగుకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని, అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతు సంఘాల వారు కోరుతున్నారు.

యాసంగి సాగు పట్ల రైతులను చైతన్యం చేయాలి



జిల్లా వ్యాప్తంగా వరి, చెరుకు పంట, మొక్క జొన్న పంటలు అధికంగా సాగు చేస్తారు.యాసంగి పంట సాగు విషయం లో రైతులకు అవగహన కల్పిం చాలి. ముఖ్యంగా విత్తన ఎంపిక, యాంత్రాల ఉపయోగం సేంద్రీయ ఎరువల వాడకం తధితర అంశాలను రైతులకు తెలుపాలి. ఇప్ప టికైనా భేషరతుగా రైతు రుణమాఫి కాని వారికి రునాలు ఇవ్వాలని దిగుబడి పెరిగేందుకు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలి.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వనపర్తి

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను సత్వరమే పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు
- సీఎంతో చర్చించేందుకు ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వాలి:పార్టీ సీనియర్ నాయకులు కిల్లే గోపాల్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి నవంబర్ 30న మహబూబ్ నగర్ లో జరిగే రైతు సదస్సులో అందరి సాక్షిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను సమయం నిర్ణయించుకొని సత్వరమే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ సీనియర్ నాయకులు కే. గోపాల్ తో కలిసి పార్టీ కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడారు.వెనకబడ్డ పాలమూరు జిల్లా కు చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రి అవుతున్నానని, వెంటనే అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని గుర్తు చేసిన విషయాలను ఆయన వెల్లడించారు. జిల్లా రైతు రైతు భరోసా సమస్యలకు పరిష్కారం చూపాలని పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 2015 లో 35 లక్షల కోట్ల లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టి ఇప్పటివరకు సర్వేన రిజర్వాయర్ పనులు 90 శాతం పూర్తయ్యాయని ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు 75శాతం పూర్తయిందని తెలిపారు. అక్కడి నిర్వాసితులకు పరిహారం పెంచాలని 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుల కింద నష్టపోయిన రైతులకు రుణమాఫీ వర్తింప చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఉత్తర తెలంగాణను అభివృద్ధి చేస్తే ఈ జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అయిన పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఈ ఏడాది సాగిందన్నారు. జిల్లాకు జడ్చర్ల, బాలనగర్,రాజాపూర్, అడ్డాకుల, మూసాపేట్ ,మిడ్జిల్ మండలాలకు 1 లక్ష 36 వేల 576 ఎకరాలకు సాగునీరు అందిస్తామని నాటి పాలకులు చెప్పిన ఇప్పటివరకు ఎక్కడ నీరు అందించలేదన్నారు కొడంగల్ నారాయణ పేట ఎత్తిపోతల పథకం పైన ఉన్న ప్రేమ రేవంత్ రెడ్డి గారికి పాలమూరు రంగారెడ్డి పైన ఎందుకు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ కూలీలకు కూడా నెలకు ఇస్తామన్న 12000 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఒక్క సన్న వడ్లకే కాకుండా వరి పండించిన ప్రతి రైతుకు బోనస్ అమలు చేయాలని వారు ముఖ్యమంత్రికి కోరారు. జిల్లాలో చాలా సెంటర్ల దగ్గర ఐకెపి వారు నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని తక్షణమే ప్రారంభించాలని కోరారు. ధరణి సమస్యల పరిష్కారం కోసం కమిటీ వేసి వదిలేశారని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అన్నింటినీ అమలు చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల కింద చివరి ఆయకట్టుకు నీరు అందించాలని తెలిపారు. ప్రాజెక్టుల కాలువలను పోలికలు తీసి మరమ్మత్తు చేయాలని తెలిపారు. 30 జరిగే సభలో ముఖ్యమంత్రి నీ కలిసె అవకాశం కల్పించాలని జిల్లా అధికారులను వారు కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి,వి పద్మ,జిల్లా కమిటీ సభ్యులు రాజ్ కుమార్, బి చంద్రకాంత్, కడియాల మోహన్, దీప్లా నాయక్,భరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంగీత, శ్రీలత కు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని మారు మూల గిరిజన ప్రాంతం తిరుమలగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని బాల్యనాయక్‌తండా కు చెందిన సెంట్రింగ్ మేస్త్రి అయిన బద్య కూతురు నేనావత్ సంగీత, నీట్ ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించి మహబూబ్ నగర్ పట్టణంలో ఉన్న ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. అదేవిధంగా తిరుమలగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని కేశ్య నాయక్ తండాకు చెందిన కీర్తిశేషులు గోపాల్ బుజ్జి దంపతుల కూతురు శ్రీలత ఇటీవల నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్‌ను సాధించారు. సోమవారం జగన్ నాయక్ మన గిరిజన ప్రాంతానికి చెందిన ఆడపడుచులు ఆర్థిక సహాయం అందజేయాలని సానుకూలంగా స్పందించి ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. తండ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువుల కోసం సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఒక్కొక్కరు 25 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన శ్రీలత కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల బలరాం నాయక్ హర్షం వ్యక్తం చేశారు. తన వంతు సహాయంగా తన తండ్రి స్వర్గీయ హర్యాన్యా నాయక్ పేరు మీదుగా హూన్య నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీట్ సాధించిన ఇద్దరికీ చెరో 25,000 చొప్పున ఇరువురి బాలికలకు అందజేశారు.

అయ్యప్ప దేవాలయంలో ఎమ్మెల్యే పూజ

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని పెద్దయపల్లి శివారులో దుందుభి వాగు పై ఉన్న అయ్యప్ప దేవాలయాన్ని ప్రసిద్ధి గాంచిన శ్రీ హర హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం హైదరాబాద్ అంబర్ పేట శాసన సభ్యులు కాలేరు వెంకటేష్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పాలమూరు జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి,రమేష్ నాయక్,యాదయ్య, చరణ్, మహేష్ యాదవ్,వొంగుర్ రాజు, ప్రశాంత్ ,గురుస్వామి రైల్వే శీను, గణేష్ గౌడ్, దత్తాత్రేయ, చాలామంది స్వాములు పాల్గొన్నారు.

నేడు మహాధర్నా



గండీడ్‌లో..

నవతెలంగాణ- హన్వాడ

కేంద్ర బీజేపీ ప్రభుత్వం, రైతు కార్మిక, ప్రజావ్యతిరేక విధానం వ్యతిరేకిస్తూ నవంబర్ 26న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, నర్సింలు, ఏ లక్ష్మయ్య తెలిపారు. హన్వాడ మండల కేంద్రం, నంచర్లగేటులో ధర్నా కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నపురం రాములు, జూలపల్లి రాజు, కేశవులు, తోక సీను, హనుమంతు పాల్గొన్నారు.

గండీడ్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు జిల్లా కేంద్రంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు సోమవారం మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండుమల నర్సిములు , రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.లక్ష్మయ్య, సీఐటీయూ నాయకులు రాజు, కేశవులు, తిరుపతయ్య, శీను,మల్కయ్య పాల్గొన్నారు

మహమ్మదాబాద్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండుమల నర్సింలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నంచర్ల గేట్ లో కార్మికులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి లక్ష్మయ్య, సిఐటియు నాయకులు రాజు,కేశవులు, తిరుపతయ్య, శ్రీను,గంగపురి, పాల్గొన్నారు.



మహమ్మదాబాద్‌లో..

నవాబ్ పేట పోలీసు స్టేషన్‌ను తనిఖీ

నవతెలంగాణ- నవాబ్ పేట

మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకీ దరావత్ నవాబ్ పేట పోలీసు స్టేషన్ కు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లో ప్రజల ద్వారా వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఎస్సై విక్రమ్ కు సూచించారు.గత సంవత్సరం పాటు స్టేషన్లో వచ్చిన కేసుల గురించి వివరాలు తెలుసుకున్నారు.సామన్య ప్రజలకు సరైన న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు.స్టేషన్లో ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని పరిశీలించి బాదితుల ఫిర్యాదులను స్వీకరించడానికి అందుబాటులో ఉండాలని చెప్పారు.సైబర్ క్రైమ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్టేషన్ పరిధిలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ డీఎస్పీ వెంకటేశ్వర్లు,సీఐ గాంధీ నాయక్ నవాబ్ పేట పోలీసులు ఏఎస్సై జనార్ధన్ హెడ్ కానిస్టేబుల్ సత్యం యాదవ్ వెంకట్రాములు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి ఇంటల్లీజెన్స్ ఏఎస్సై రాఘవేందర్ రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థులకు గ్రాండ్ చాంపియన్ షిప్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జడ్చర్ల పట్టణంలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జిల్లా కేంద్రం లోని డైట్ కళాశాల మైదానంలో శిక్షణ తీసు కుంటున్న విద్యార్థులు పర్శ పవార్, పవన్ కుమార్ మెరుగైన ప్రతిభ కనబరచినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ తెలిపారు.ఈ పోటీల్లో పర్శ పవార్ వెపన్ విభాగంలో గ్రాండ్ చాంపియన్‌షిప్, పవన్‌కుమార్ వెపన్ విభాగంలో రన్నరప్ ఛాంపియన్‌షిప్ పొందినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.క్రిష్టయ్య, సీనియర్ మాస్టర్ రవికుమార్ అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ఇలియాస్ బిన్ సిద్దికి, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే టోర్నీలో విద్యార్థికి పతకం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జడ్చర్ల పట్టణంలో ఆదివారం జరిగిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్‌షిప్‌లో జిల్లా కేంద్రం వీరన్నపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (తెలుగుమీడియం) విద్యార్థి అంకిత మెరుగైన ప్రతిభ కనబరిచి కటాస్ విభాగంలో బంగారు పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినిని సోమవారం పాఠశాలలో హెచ్‌ఎం శ్రీలత, ఉపాధ్యాయులు రమేష్,శివలక్ష్మి, పీడీ శ్రీనివాస్, భీమాచారి తదితరులు అభినందించారు.

నేడు ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి పర్యటన

నవతెలంగాణ- హన్వాడ

నేడు మండలంలో ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ పేర్కొన్నారు. లింగన్న పల్లీ గ్రామంలో గ్రామపంచాయతి భవనం మునిమోక్షం గ్రామంలో గ్రంథాలయం భవనం హెల్త్ సెంటర్ సీసీ రోడ్డు నాగినోనిపల్లి గ్రామాలల్లో అంగన్వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేయనున్నారు. కావున మండలంలోని కాంగ్రెస్ నాయకులు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సెల్ నాయకులు మహిళా విభాగం కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

శివాలయంలో కిటకిట జనం



బాలానగర్ : ఫరూక్నగర్ మండలం రాయికల్ గ్రామపంచాయతీ రామేశ్వరం కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులతో కిటకిటలడింది. మహిళలు దీపారోత్సవం పూజలు నిర్వహించారు. షాద్‌నగర్,జడ్చర్ల. కేశంపేట్. షాబాద్ మండలాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవ పూజలు

మిడ్జిల్ : ఆర్యవైశ్య మండల కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎన్నం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతిఅల్వాల్ రెడ్డి, తహసీల్దార్ రాజు, ఆర్ఐ అంబిక లు హజరైయ్యారు.

వారసత్వ భూమి అమ్మకుండా ఆపాలని తహశీల్దార్ కు వినతి

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బడుగుల అంజయ్య తండ్రి చిన్నయ్య మరణించారు. తనకు వారసత్వంగా వచ్చే భూమి యన్మంగండ్ల శివారులో 330,331,332 సర్వే నంబర్ లలో తన తండ్రి పేరు మీద నుంచి తల్లి సత్యమ్మ పేరు మీద విరాసత్ అయితే అట్టి భూమిని తమ్ముడు బడుగుల బాల్‌రాజు అతని కొడుకు శివలు కలిసి అమ్మాలని చూస్తున్నారు.అంజయ్యకు రావాల్సిన భూమిని తనకు దక్కకుండా చూస్తున్నారని తహశీల్దార్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు.తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో తహశీల్దార్ శ్రీనివాసులును రిజిస్ట్రేషన్ కాకుండా చూడాలని వేడుకున్నాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | నవంబర్ 26, 2024 | www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయ కుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జీ. వెంకటేశ్వర్లు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి జెడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా జిల్లాకు సంబంధించిన ఫిర్యాదులు, జిల్లా ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారని. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



నవ తెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో సోమవారం సత్యసాయి బాబా జయంతి సందర్భంగా సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలోని 20 మంది వృద్ధులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బాలయ్య దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సుమారు రూ.20 వేలు వెచ్చించి దుప్పట్లు, స్వెటర్లు అందజే శామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల మాజీ అధ్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు టన్నుకు రూ.4వేలు చెల్లించాలి

నవతెలంగాణ- ఆత్మకూరు



వినతిపత్రమిస్తున్న రైతు సంఘం నాయకులు

చెరుకు రైతులకు టన్నుకు రూ.4వేలు చెల్లించాలని చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడ జీ ఎస్. గోపి డిమాండ్ చేశారు. సోమవారం కొత్తకోట మండలం లోని రామకృష్ణాపురం గ్రామ సమీపంలో గల కృష్ణవేణి చక్కెర ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ మురళి, ఏజీఎం పాండురంగారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు రైతులకు టన్నుకు రూ.4 వేలు చెల్లించడంతో పాటు అదనంగా రూ.500 రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి.జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

హింస వ్యతిరేక దినోత్సవం



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల

నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత మున్సిపాలిటీలోని ఐదు వార్డులో సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో మహిళలపై హింస, హింస వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గద్వాల సాయి లీల మాట్లాడుతూ దేశంలో రోజు ఎక్కడో ఒక దగ్గర మహిళలపై హింస, హత్యలు, హత్యాచారాలు, జరుగుతు న్నా పాలకులు నియంత్రించలేకపోతున్నారన్నారు.మహిళా సాదరికతకు పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వసంత, ఆకాశవానీ ,మార్తమ్మ, స్నేహలత ,సాయమ్మ, చిలకమ్మ, మమత, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ క్లినిక్ కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ -వనపర్తి రూరల్



ఎన్సీడీ క్లినిక్ విస్తరణ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లె శ్రీనివాసులు జిల్లా ఆసుపత్రి సీనియర్ రెసిడెన్షియల్ ఆఫీసర్ డాక్టర్ రెడ్డి కుమారి సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సంక్షే మ మరియు ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తేదీ నుండి ఆరోగ్య సేవలు అందించడానికి ఎన్సీడీ క్లినిక్‌ను విస్తరించనున్న ట్లు తెలిపారు. అందుకు అనువైన స్థలాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించినట్లు తెలిపారు.

కేజీబీవీ పాఠశాల పరిశీలన



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సోమవారం జీసీడీఓ సుబ్బలక్ష్మి ఎన్జీవోలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అసంపూర్తి పనులను త్వరలో పూర్తిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అనిల్, మృదల, పూజ, అర్చన, టీ.సింగ్, నగేష్, మేరీ, మెర్స్, నిర్మాణ ఆర్గనైజేర్స్, గంప నిఖిల్, మహావీర్, మహేష్, శ్వేత ఎస్ఓ అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మండల కేంద్రం లోని విత్తన దుకాణాలను సోమవారం మండల వ్యవసాయాధికారి షేక్ మున్న తనిఖీ చేశారు. పట్టణంలోని మన గ్రోమోర్, మల్లికార్జున ట్రేడర్స్, అన్నపూర్ణ ట్రేడర్స్, నందిని ట్రేడర్స్‌లోన్లి స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాలు కొన్న రైతులకు కచ్చితంగా బిల్లు ఇవ్వాలన్నారు. కంపెనీ ఇన్వాయిస్, బిల్లు ఉన్న విత్తనాలను రైతుకు ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంచిరావుపల్లి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ -పెబ్బేరు

జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో నేచురల్ ఫార్మింగ్ విభాగంలో మండలంలోని కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులను సోమవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యా యులు శ్రీదేవి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజు, వేకటేష్, అనురాధ, రాజేష్ బాబు,సాయిరేణు, కృష్ణవేణి,ఫాతిమా,భాస్కర్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీకి చెంది న తెలుగు శ్రావణి(30) సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందింది. కాగా తనబిడ్డ మృతిపై అనుమానం ఉందని మృతురాలి తండ్రి దుప్పల్లి పోశన్న పోలీసులకు ఫిర్యాదు చేశా రు. ఆయన ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త పరశురాములు, అక్క నరసమ్మ, అన్న నరసింహ, మేనమామ చికెన్ వెంకటయ్యలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు

నవతెలంగాణ -పెబ్బేరు

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు అన్నారు. సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించినున్న కరపత్రాలను సోమవారం మున్సిపల్ కార్మికులు, హమాలీ, ట్రాన్స్‌పోర్టు కార్మికులతో కలిసి పెబ్బేరు మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలు రక్త తర్పనతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మారుస్తూ పార్లమెంటులో ఎలాంటి చర్చ జరగకుండా ఏకపక్షంగా బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విమర్శించారు. ఈ నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి గుదిబండలుగా మారుతున్నాయన్నారు. సుమారు 47 కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులు ఈ కోడ్‌లతో బానిసత్వంలోకి నిట్టబడ్డారన్నారు. 2019 ఎంవీ యాక్ట్‌ను సవరించాలని, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని, నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని, 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, దేశవ్యాప్తంగా కనీస వేతనం రూ.26వేలు, అందరికీ పెన్షన్ రూ.10వేలు చెల్లించాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించే హామీ ఇవ్వాలనే డిమాండ్ల సాధన కోసం మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు రాములు, కృష్ణ బాలయ్య, అయూబ్, ఆంజనేయులు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

వనపర్తి రూరల్ : కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర ఆచారి అన్నార. సోమవారం పెద్దగూడెం సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిరసన కార్యక్రమ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చి రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ సంపదను వారికి కట్టబెట్టే విధంగా వ్యవహరిస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా వారిని నట్టేట ముంచుతోందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుంటామని చెప్పి నేటి వరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేష్, శంకరయ్య, నరసింహ, శ్రీనివాసులు, నారాయణమ్మ, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీఐటీయూ నాయకులు

వీపనగండ్లలో..

వీపనగండ్ల: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో ఆదాయం ఎక్కువ ఉన్నవారికి ఇన్ కం టాక్స్ పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో మండలంలోని రైతులు, కార్మి కులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిద్దె వెంకయ్య, కురుమయ్య సంఘం వెంకటస్వామి, నక్క శ్రీను, మహేష్, బాలపీరు, కృష్ణ, మదిలేటి, వెంకటస్వామిగౌడ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న రైతు సంఘం నాయకులు



పెద్దగూడెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న రైతు సంఘం నాయకులు

అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులకు శంకు స్థాపన చేయాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ -వనపర్తి రూరల్



ప్రజా పాలన సంబరాల్లో భాగంగా మంగళవారం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కొత్తగా ఉపాధి పనులకు శంకుస్థాపనలు చేయాలని, ఉపాధి హామీలో గ్రామ పంచాయతీ నుండి అత్యధిక రోజులు పనిచేసిన వారికి, మల్టి పర్పస్ వర్కర్లకు, హరిత వన మహోత్సవంలో అత్యధికంగా మొక్కలు నాటిన లేబర్లను గుర్తించి వారిని సన్మానించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సంబురాల ఏర్పాట్లలో భాగంగా సోమవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ, ఎంపీఓలతో వెబ్‌ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన సంబరాల్లో భాగంగా మంగళవారం ప్రతి గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ ద్వారా నిర్వహించే పనుల్లో ఏదో ఒక కొత్త పనికి శంఖుస్థాపన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కొన్ని మండలాల్లో ప్రజా ప్రతినిదులు హాజరవు తారని, మిగిలిన చోట్ల మండల ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సెక్రటరీలు శంఖుస్థాపన చేయాలని ఆయన సూచించార. మార్చి 2024 నుండి ఇప్పటివరకు ఉపాధి హామీ పనులలో అత్యధిక రోజులు పని చేసిన వారిని, గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ వర్కర్లకు, హరిత వన మహోత్సవంలో అత్యధిక మొక్కలు నాటిన వ్యక్తిని గుర్తించి సన్మానం చేయాలన్నారు.మంగళవారం సంవిధాన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీల్లోని అమృత్ సరోవర్ సైట్ ల వద్ద రాజ్యాంగా పీఠిక ప్రమాణం చేయాలని ఆయన తెలియజేశారు. ఉపాధి భరోసా కింద మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు మహిళలకు అవగాహన కల్పించి ప్రతిపాదనలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు ఈనెల 30 లోపు ఆన్లైన్ డేటా నమోదు పూర్తి చేయాలని అవసరం అయితే డేటా ఎంట్రీ ఆపరేటర్ల సంఖ్య పెంచాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు డేటా ఎంట్రీ లో వెనుకబడిన మండలాల ఎంపీడీఓ లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. రేపు అన్ని మండలాల్లో సప్లి మెంటరీ ఓటరు జాబితా పై పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ ఉమాదేవి, జడ్పిసిఈఓ యాదయ్య, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు ఎంపీడీఓలు, ఎంపిఒ లు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించేందుకే..

సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకే ప్రభుత్వం మెస్ చార్జీలను 40 శాతం పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే దిశగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశంతో మెస్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని కాబట్టి ఫుడ్ పాయిజన్ జరగకుండా చూ డాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, వార్డెన్లపై ఉందని ఆయన అన్నారు. సరుకులు నిల్వ చేసే రూమ్ లు పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రల శుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని. నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలతో మెనూ సిద్ధం చేయాలని అన్నారు. వారానికి కనీసం మూడుసార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర అప్పు కేవలం 67 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నదని పదేళ్ల పాలన తర్వాత ఏడు లక్షల ఇరవై వేల కోట్ల రూపాయలను అప్పుగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపించిందని ఆయన అన్నారు. కెసిఆర్ సెక్రటేరియట్‌కు రాకుండా పాలన కొనసాగించేవాడని ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. గత పాలకులు చేసిన అప్పుకు వడ్డీ కడుతూనే ఈ రాష్ట్ర అభి వృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని చెరువులు కట్టలు అంటూ దోచుకున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదని ఆయన విమర్శించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి వనపర్తి పట్టణంలో నిర్మించిన మినీ ట్యాంక్ బండ్లు నిరుపేదలకు ఏ విధంగా ఉపయోగప డతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అదే ప్రజాధనాన్ని పట్టణంలోని అభివృద్ధి పనులకు ఖర్చు చేసి ఉంటే పట్టణం నేడు కళకళలాడుతూ ఉండేదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి ఇళ్లల్లో ఉన్న అన్న దమ్ముల మధ్య భూ తగాదాల చిచ్చు రగిలించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పేరుతో భూ సంబంధిత సమస్యలన్నిటిని పరిష్కరించనుందన్నారు. నాలుగు సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫాం ఇచ్చిన ప్రతి ఒక్కరిని గెలిపించాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందే తప్ప ముందుకెళ్లదన్నారు. ఈనెల 30వ తేదీన మహబూబ్‌నగర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని ఈ మీటింగ్‌ను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్, పాకనాటి కృష్ణయ్య, మున్సి పల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

నవతెలంగాణ -వీపనగండ్ల

ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి అన్నారు. చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నాగరాజు కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కొప్పు నూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు తేజ రెడ్డి , మాజీ ఎంపిటిసి మహాదేవ గౌడ్ నాయకులు నాగరాజు, పుల్లయ్య శెట్టి ఆంజనేయులు, నరేందర్, వెంకటస్వామి గౌడ్, అశోక్ నాయుడు ,వెంకట కృష్ణారెడ్డి, మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

• మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగడ్డ యాదయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగడ్డ యాదయ్య పిలుపు నిచ్చారు. సోమవారం మహబూబ్‌నగ్ జిల్ల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో మాల మహానాడు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాగరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కానుగడ్డ యాదయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కడం బాలరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలల హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. అనంతరం హన్వాడ మండలానికి చెందిన బ్యాగరి అమరేందర్‌ని మాల మహానాడు ఉమ్మడి మహబ్‌నగర్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియమక పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో గోకం చెన్నయ్య, బ్యాగరి శ్రీనివాసులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరుతో పటు మండలంలోని కంచిరావుపల్లి, రంగాపురం తోమాలపల్లి, అయ్యవారిపల్లి, పెంచికలపాడు తదితర గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని యుగం ధర్ రెడ్డి, యువ నాయకులు రంజిత్ కుమార్, సురేందర్‌గౌడ్, రామ్‌రెడ్డి, దయాకర్ రెడ్డి, బుర్రమోని రాములు, వినయ్ , నరేష్, పురుషోత్తం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో రైతు మహిళా ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ శివమ్మ, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, వెంకటరెడ్డి యాదిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడు అంబేద్కర్ చౌక్ నుండి రాజు చేకూరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కుల భాగంగా పేదలకు ఉచితంగా నాణ్యమైన విద్య ,వైద్యం అందించడంతో పాటు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్రంలో 70 శాతం ప్రైవేట్ స్కూలు ఉండగా ప్రభుత్వ పాఠశాలలు 30 శాతమే ఉన్నాయన్నారు. ప్రతి ఉద్యోగి, రాజకీయ నాయకుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే లక్షలాదిమంది పేద విద్యార్థుల చదువు సులభతరమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఈ ఆరు గ్యారెంటీల బదులు ప్రధానమైన ఈ గ్యారెంటీలను కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు అంజనేయులు, కురుమయ్య, అశోక్, ఎల్లస్వామి, నత్తి సుధాకర్, ఈశ్వర్, లక్ష్మణ్, తరుణ్, కిరణ్, వివిధ మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు , జేసీబీ పట్టివేత

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని తూముకుంట వాగులో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, జేసీబీని స్పెషల్ పార్టీ పోలీసులు సోమవారం పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్సై రాణి తెలిపిన వివరాల ప్రకారం తూముకుంట వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా జేసీబీతో ఇసకను తోడి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో స్పెషల్ పార్టీ పోలీసులు అక్కడికి చేరుకొని జేసీబీ, రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారన్నారు. డ్రైవర్లు మౌలాలి, మోజర్ల బాలరాజు ,మోడల స్వామి, మంగం దొడ్డి శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవతెలంగాణ
3
నాగర్‌కర్నూల్
మంగళవారం | నవంబర్ 26. 2024 | www.navatelangana.com

ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ తనిఖీ

నవతెలంగాణ- కల్వకుర్తి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను స్థానిక తహసిల్దార్ ఇబ్రహీం సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి వివరాలని తెలుసుకున్నారు. అనంతరం స్టాక్ రూమ్లో ఉన్న వస్తువులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వివరించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కూరగాయలు ఎప్పటికప్పుడు ఫ్రెష్ గా ఉండేటట్లు చూడాలని సూచించారు. ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందిం చాలని ఆయన కోరారు. ఏ సమస్య ఉన్న విద్యార్థులు వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన వికలాంగుల సంఘం

నవ తెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఎన్.పిఆర్డి వికలాంగుల సంఘం ముట్టడించింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వికలాంగులకు వెంటనే ఆరువేల రూపాయల వికలాంగుల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలైనా ఇప్పటికీ పెన్షన్ పెంపు అమలు చేయలేదని అన్నారు. ధరల పెరుగుదల వల్ల ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ సరిపోవటం లేదని అన్నారు. ప్రభుత్వం పెన్షన్ పెంచకపోతే తీవ్ర ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కురుమయ్య, ఉపాధ్యక్షుడు ఆనంద్, అంజి, స్వామి, ఆర్. శ్రీనివాసులు అలివేలు, నిరంజన్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కి 43 ఫిర్యాదులు

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనుమాస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ- బిజినేపల్లి



బిజినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న చింతలపల్లి జగదీశ్వర్ (42). కేఎల్ ఐ కాలువలో అనుమానస్పదంగా మృతి చెంది శవమై తేలాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామానికి చెందిన జగదీశ్వర్ కొంతకాలంగా జిల్లా కేంద్రంలో కిరాయి ఇంట్లో భార్య కీర్తి, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటూ డిప్యూటేషన్లో నాగర్ కర్నూల్ జెడ్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. స్వంత గ్రామంలో వ్యవసాయ పొలం ఉండడంతో ఆదివారం సాయంత్రం పొలం పనులకు వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు. సోమవారం మధ్యాహ్న సమయంలో మండలంలోని శాయిన్పల్లి గ్రామ సమీపంలోని కేఎల్ ఐ కాలువలో గుర్తు తెలియని శవం తేలిందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.శవాన్ని బయటకు తీసి పరిశీలించగా ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్ పనిచేసిన జగదీశ్వర్‌గా గుర్తించి ఎంపీడీఓ కతలప్పకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. శవాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కొడుకు మృతిపై అనుమానం ఉన్నట్లు తల్లి పద్మమ్మ ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేసినట్లు ఎస్ఐ కె.శ్రీనివాస్ తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ మహిళా మృతి

నవతెలంగాణ- తెలకపల్లి

చికిత్స పొందుతూ మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుందిజ స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం బల్మూరు మండల కేంద్రానికి చెందిన పుట్ట మల్లమ్మ(26) గత కొంతకాలంగా మతిస్థిమితం లేకపోవడంతో తల్లి గారి గ్రామమైన తెలకపల్లి మండలంలోని రాకొండ గ్రామానికి నెల రోజుల క్రితం వచ్చి ఉంటున్నదని ఈనెల 23న రాత్రి అన్నం తిన్న తర్వాత వ్యవసాయ పొలానికి వెళ్లి క్రిమిసంహారకమందు సేవించి అపస్మారక స్థితికి పోగా గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు చికిత్స నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తీసుకురాగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. మృతురాలి తల్లి చాపల వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

చేయూత పెన్షన్ దారుల మహాధర్నాను విజయవంతం చేయాలి.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర జరిగే చేయూత పెన్షన్ దారుల మహా ధర్నాను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకారం నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్లను పెంచుతామని సమాచారం గడిచిన పెంచడం లేదని అందుకోసం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపట్టడం జరుగుతుందని ఇట్టి మహా ధర్నాకు చేయూత పెన్షన్లు దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పట్టుబడ్డ వాహనాలకు వేలం పాట

- ఎక్సైజ్ సీఐ రమణయ్య

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 26న మంగళవారం ఉదయం11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇటీవల నేరాల్లో పట్టుబడ్డ వాహనాలకు నాగర్ కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రమణయ్య సోమవారం తెలిపారు. ఆసక్తిగలవారు 5 వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని వారు కోరారు. ఒకవేళ వేలంపాటలో వాహనం రాకపోతే అదే రోజు మధ్యాహ్నం డిపాజిట్ రూపాయలు వేలంపాట దారులకు చెల్లించనున్నట్లు వారు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత..

- విద్యుత్ ఏ ఈ సూర్య నాయక్..

నవతెలంగాణ వెల్దండ



మండలంలోని కుప్పగండ్ల , రాచూరు గ్రామాలల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలను నిలిపి వేస్తున్నట్లు ఏఈ సూర్య నాయక్ తెలిపారు. సోమవారం వెల్దండ మండల కేంద్రం లోని విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా రేపు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందని కావున రైతులు ,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఫైర్ సేఫ్టీ పై అవగాహన

నవతెలంగాణ - తిమ్మాజిపేట



అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా తప్పించుకోవాలని అంశంపై వైద్య ఆరోగ్య సిబ్బందికి ఫైర్ సేఫ్టీ సిబ్బంది అవగాహన కల్పించారు. ఆసుపత్రి వైద్యులకు సిబ్బందికి అగ్ని ప్రమాద సంఘటనలు వాటి నుంచి ఎలా తప్పించుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో డ్రిల్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సేఫ్టీ ఎస్సై సిబ్బంది ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

26న మహాధర్నా



నవతెలంగాణ -కల్వకుర్తి

కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26న జిల్లా కేంద్రాలలో మరియు మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమం చేపడతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. కల్వకుర్తిలోని యు.టీ.ఎఫ్ భవనం లో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఆంజనేయులు, కిషోర్, బాల్‌రెడ్డి, చింతఆంజనేయులు మాట్లాడుతూ రైతులందరికీ పూర్తి పంట రుణాలను మాఫీ చేయాలని అదేవిధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసి కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలి రోజుకు కనీస వేతనం 600 ఇవ్వాలని, అదేవిధంగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని పట్టణ ప్రాంతాలకు కూడా గ్రామీణ ఉపాధి పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూసేకరణ చట్టం 2013 ను అమలు చేయాలని అటవీ హక్కుల చట్టం 2006ను పటిష్టంగా అమలు చేసి హక్కు పత్రాలను రైతులకు అందజేసి బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా అన్ని పంటల ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మతాల మధ్య విభజన ఆపి రాజ్యాంగంలో పొందుపరుచుకున్న లౌకిక సాంప్రదాయాలను కాపాడాలని అధిక ధరలను తగ్గించి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలని పంటల బీమా పథకం అమలు చేసి బీమా పథకం రైతులకు, కవులు రైతులకు వర్తింపజేయాలని అన్నారు. ఈ నెల 26వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాలలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ కొరకు వృద్ధుల ఎదురుచూపులు



నవ తెలంగాణ- కొల్లాపూర్ కొల్లాపూర్ రూరల్

ముక్కుడిగుండ గ్రామంలో వృద్ధాప్య పెన్షన్ కొరకు ఎదురుచూపులు చూస్తూన్నరని ముక్కుడిగుండం సీపీఐ(ఎం) కార్యదర్శి ఎస్ అశోక్ అన్నారు.సోమవారం కొల్లాపూర్ మండల పరిధిలోని ముక్కుడిగుండం గ్రామంలో వృద్ధాప్య పెన్షన్ కొరకు గ్రామపంచాయతీ ముందు వృద్ధులు పడిగాపు కాస్తున్నరన్నారు. నెలసరి పెన్షన్లు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వృద్ధులు పనులు చేయలేక డబ్బులు సంపాదించుకోలేకపోవడంతో వీటి పైన ఆధారపడి ఉన్నార తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీ పెన్షన్లు పెంచి ఇస్తానన్న డబ్బులు కూడా పెంచి ఇస్తే బాగుంటుందన్నారు. నెల ఆఖరవుతున్న కూడా ఇంతవరకు పెన్షన్ డబ్బులు అందలేదన్నారు. ఇప్పటికైనా వారికి ఐదో తారీకు లోపల బ్యాంకులో పెన్షన్లు జమ చేయాలన్నారు. మరోవైపు తపాల పోస్టుమెన్ వృద్ధులకు ఇచ్చే పెన్షన్లు అప్పగించడం ద్వారా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఇలాగే కొనసాగితే వృద్ధులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాప్య పెన్షన్ వృద్ధ లబ్ధిదారులున్నారు

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- జాయింట్ కలెక్టర్ సీతారామరావు

నవతెలంగాణ-ఉప్పునుంతల

వరి ధాన్యం అమ్మడానికి వచ్చిన రైతులకు కొనుగోలు సెంటర్ల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ వడ్ల కొనుగోలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సీతారామారావు సూచించారు.ఉప్పునుంతల మండలంలోని మొల్గర వద్ద ఏర్పాటు చేసిన సింగిల్ విండో గోదాం సెంటర్ ను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్ మద్దతు ధర 2320 అదేవిధంగా సన్నవడ్లకు ప్రకటించిన 500 రూపాయల బోనస్ నగదు రైతుల ఖాతాల్లోనే జమ అవుతాయన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసినటువంటి సౌకర్యాలను వినియోగించుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని సెంటర్ల వద్దకు రైతులు తీసుకురావాలని ఆయన సూచించారు. అదేవిధంగా రైస్ మిల్ యాజమాన్యాలను పిలిపించి వారికి కూడా తగిన సలహాలు సూచన లు అందించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మహబూబ్నగర్ డిసిపి డైరెక్టర్ సత్తు భూపాల్ రావు, ఆర్డీవో మాధవి, జిల్లా సహకార అధికారి రఘునాథ రావు,



జిల్లా మేనేజర్ రాజేందర్, తహసిల్దార్ ప్రమీల, సూపరిండెంట్ మధు, ఏవో క్రొర రమేష్ ,సీఈవో కొత్త రవీంద్రరావు, ఏఈఓ లక్ష్మి రాగసంధ్య, సంఘ డైరెక్టర్ కొత్త రవీందర్రావు, ఎన్ఫోర్స్మెంట్ డీటీలు, సెంటర్ ఇన్చార్జీలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, స్థానిక రైతులు నరసింహారావు, నడింపల్లి శేఖర్ గౌడ్, బండ రమేష్, మడ్డి తిరుపతయ్య గౌడ్, తగుళ్ల రాములు, కోట్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

పేదలను విస్మరిస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

- ఐద్వా మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు డి ఆదిలక్ష్మి

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో రేషన్ షాప్ లో ప్రభుత్వం ఇస్తున్న సరుకులపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో నిత్యవసర వస్తువులైన మంచి నూనె, చింతపండు, కందిపప్పు, ఉప్పు, పసుపు,చక్కెర, కిరోసిన్, ఇచ్చేవారని, ఇప్పుడు పేదలకు రేషన్ బియ్యం ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర సరుకులు అందిస్తున్నామని కేంద్ర బిజెపి ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప, ఆచరణలో అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుంటున్నారని ఆమె విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు 2500 రూపా



యలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిందని ఇచ్చిన అహామీలా అమలుకై మహిళలంతా ఐక్యంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మహిళా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ,శేషమ్మ, చిన్నమ్మ, లక్ష్మి, అవధుల తదితరులు పాల్గొన్నారు.

రైతు కూలీల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి

నవతెలంగాణ- మహమ్మదాబాద్



దేశ ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో దేశ రైతాంగం దివాలా తీసిందని రైతు కూలీల సంక్షేమంపై స్వేత పత్రం విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.సురేష్ ధ్వజమెత్తారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు పక్షపాత విధానాలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.అల్వాల్ రెడ్డి నేతృత్వంలో గత ఐదు రోజులగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న రైతు రక్షణ యాత్ర సోమవారం మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చేరుకున్నది. బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.ముందుగా కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు,రైతు చైతన్య గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.రైతుల ఓట్ల లబ్ది కోసం పాలకులు ఎన్నికల ముందు పొగడ్తలతో రైతు సంక్షేమ హామీలతో ఉదరగొట్టి గద్దెనెక్కిన తర్వాత రైతుల సంక్షేమానికి ఉరితాళ్ళు పేనే మోసపూరిత పాలసీలు అమలు చేస్తున్నారని మండిపడ్డారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ అల్వాల్ రెడ్డి,సంతోష్,గోపాల్,తుపాకుల వెంకటేష్, నరసింహ, భీమయ్య రాములు, హనుమయ్య కృష్ణయ్య,యాదయ్య,రాజు,సవరన్న తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన కు తరలి రండి

నవ తెలంగాణ -వంగూరు

డిసెంబర్ 1 తేది న హైద్రాబాద్ లో పేరెడ్ గ్రౌండ్ లోమాల మహానాడు, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి,ఆధ్వర్యంలో మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది, భారీ బహిరంగ సభ కు వెళదిగ తరలి వచ్చి విజయవంతం చేయాలని అచ్చంపేట డివిజన్ ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు పి శ్రీశైలం, పిలుపు నిచ్చారు. సోమవారం మాలల ముఖ్య కర్తల సమావేశం వంగూర్,మండల పరిధిలోని చౌదరి పల్లి మాజీ సర్పంచు తిర్మలే స్ ఇంటి దగ్గర నిర్వహించారు.సింహగర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, ఎనుపోతుల అనిల్, మందరీ ప్రభాకర్, సాల్వాది అంతయ్య, దొడ్డివిష్ణు ఎర్ర తిరుమలేష్ సాల్వాధి నందు, ముద్దమల్ల పొందు, కాలే చెన్నయ్య, దొడ్డి భగవంతు, నారాయణ పుల్ల య్య. పెరుముల శివ పున్నంశ్రీశాలం, బీరం శ్యామ్ సుందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య దళారీల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వమే నేరుగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఇబ్బందులు కలగకుండాచూస్తుందని ఆయన అన్నారు. రైతులు ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

ఇల్లు కట్టుకున్న వారికి ఇంటి నెంబర్లు ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ దేవసాయంకు సీపీఐ(ఎం) నాయకుల వినతి



నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో 2012లో అప్పటికి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగింది. అక్కడ అప్పటినుండి ఇప్పటివరకు వందలాది ఇండ్లు పేదలు కట్టుకొని జీవిస్తున్నారు. అప్పులు చేసి ఇల్లు కట్టుకుని జీవిస్తున్న మాకు ఇంటి నెంబర్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా కాలనీలో రోడ్ల సమస్య తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది ఎలాంటి కనీస వసతులు కాలనీలో లేవు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇండ్లు కట్టుకున్న వారికి రెగ్యులరైజ్ చేసి ఇంటి నెంబర్లు ఇవ్వాలని బీసీ కాలనీ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కాషన్న బీసీ కాలనీ ఇండ్ల పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్
- కేజీబీవీ పాఠశాల కళాశాలల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ- తెలకపల్లి

విద్యార్థుల మనసు తెలుసుకొని బోధన చేయాలని వారికి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాకుండా గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటగది స్టోర్ రూమ్ బియ్యం కూరగాయలు పండ్లు వాటిని పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పరిశుభ్రతలలో పౌష్టికాహారం విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంపీడీవో, ఎంఈఓ, కేజీబీవీ ఎస్ ఓ హసీనా బేగం, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెబ్బేరు నందు 17వ అండర్ బాలుర కబడ్డీ భాగంలో పెద్దకొత్తపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన10వ తరగతి విద్యార్థి కె. దామోదర్ అనే విద్యార్థి ఎన్నిక అయినట్లు పాఠశాల పి ఈ టి బాలసుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఈనెల 28 నుండి భువనగిరిలో జరిగే అండర్ 17 బాలుర రాష్ట్రస్థాయి కబడ్డీ ఎస్ జి ఎఫ్ క్రీడల జరుగుతాయని ఆయన తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థి దామోదర్‌ను మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి ఏడు ఫిర్యాదులను జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో స్వీకరించారు. వాటిని చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ,ఎస్ఐ లకు సూచించారు. వచ్చిన ఫిర్యాదులలో 1 ఫిర్యాదు ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి, 2 ఫిర్యాదులు డబ్బులకు సంబంధించినవి, మిగితా 4 ఫిర్యాదులు భూములకు సంబంధించి రావడం జరిగిందని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొని వచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.

రక్తదానం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కనకయ్య రక్తహీనతతో ఉండడం చేత మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చేరారు. డాక్టర్లు పరీక్షలు నిర్వహించిన తర్వాత వెంటనే ఏ పాజిటివ్ రక్తం కావాలని చెప్ప డంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబ సభ్యులు ఉండగా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధును ఆశ్రయించడంతో వెంటనే ఆయన స్పం దించి శివకుమార్‌తో రక్తదానం చేయించి కనకయ్యకు రక్తం సమ ర్పించారు. ఈ సందర్భంగా కాగితాల మధు మాట్లాడుతూ ఒక మనిషి ప్రాణా న్ని కాపాడటానికి ఆరోగ్యవంతమైన యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, జిల్లా ప్రెసిడెంట్ శివ, సతీష్, రమేష్ నాయక్, శిరీష, నందిని, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం..
మధ్యాహ్న భోజనాన్ని అందించాలి : ఎంపీడీఓ

నవ తెలంగాణ - ఊట్కూర్



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం.. మధ్యాహ్న భోజనం అందించాలని ఎంపీడీవో ధనంజయగౌడ్ అన్నారు. సోమవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం హైస్కూల్ ప్రాథమిక పాఠ శాలలో మధ్యాహ్న భో జనాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డీఓ విద్యార్థులు మధ్యాహ్న భోజనం ఏ విధ ంగా చేస్తున్నారు.. వారికి ఎలాంటి భోజనాలు అంది స్తున్నారనే దానిపై పరిశీలించారు . బియ్యం నిలువ ఉన్న గదిలో వెళ్లి సంచులలో ఉన్న బియ్యాన్ని చేతి లోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీ లించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టాలని వంట నిర్వా హకులు, ఉపాధ్యా యులకు సూచించారు. అనంతరం వారిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు.

నవతెలంగాణ - మరికల్



మండలంలోని తీలేరు గ్రామంలోని పాఠశాలను తహసీల్దార్ జమీల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జమీల్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆహార పదార్థాల సామగ్రి,స్టాక్ రిజిష్టర్, విద్యార్థుల హాజరు రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో పాటు కూర్చుని భోజనం చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు భోజనం ఇదేవిధంగా అందించాలని పాఠశాల హెచ్ఎం అనురాధకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ నాయకులు, కే రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- క్రిష్ణా



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి అందించే మధ్యాహ భోజనంలో నాణ్యతలో రాజీపడకూడదని, మెనూ ప్రకారం భోజనం అందివ్వాలని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తంగడిగి, కూన్సి, ఆలంపల్లి, కుసుమూర్తి కృష్ణ ఖాన్ దొడ్డి తదితర పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. పాఠశాలలో బియ్యాన్ని భద్రపరచిన విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై మధ్యాహ్న భోజనం వండే విషయంలో పరిశుభ్రతతో పాటు పోషకాంక్షలతో కూడిన భోజనాని అందించాలని ప్రధానోపాధ్యాయులు వంటవారిని అప్రమత్తం చేయాలని తగు బాధ్యత వహించాలని సూచించారు.విద్యార్థులకు ఉడికిన వంటకాలను అందించాలని, భోజనం నాణ్యతలో రాజీ పడకుండా చూడాలని ఆదేశించారు. ఎంఈవో నిజాముద్దీన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వంటకాలో ఇలాంటి పొరపాట్లు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింలు, నల్లే శివరాజ్, రమేష్, సూర్యకాంత్, నరేందర్ కాశీమలి నరసింహులు, భారతి, పద్మాలత, అనిత, నాగేష్ ఉన్నారు.

నవ తెలంగాణ - ధన్వాడ

మండలంలోని కిష్టాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలను పీడీఎస్‌యూ నాయకులు సోమ వారం సందర్శించి మధ్యా హ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ధన్వాడ అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ విద్యను అభ్యసించే ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని, అక్కడ పరిశుభ్రత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే స్థానిక తహసీల్దార్ పాఠశా లను సందర్శించి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు పరశురాం, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి నిరసన ర్యాలీ, సభను జయప్రదం చేయండి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్

నవతెలంగాణ - నారాయణపేట



కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు జరుగు నిరసన ర్యాలీని, సభను జయప్రద చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ కోరారు. సోమవారం నారాయణపేట జిల్లా దామర గిద్ద మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, రైతు రుణమాఫీ చేయాలని, పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని ఉపాధి కూలీలకు కనీస కూలి రూ.600 లు పెంచి ఒక కుటుంబానికి 200ల పనిదినాలు కల్పిం చాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి జోషి, వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్, నాయకులు వెంకటప్ప, సిద్ధి లింగప్ప, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే వివరాలను ..
జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ - ధన్వాడ

ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ధన్వాడ మండల పరిషత్ కార్యాలయం , తహసీల్దార్ కార్యాలయం, మండల మహిళా సమాఖ్య కార్యాలయంను కలెక్టర్ సోమవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్‌లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని కలెక్టర్ ప్రశ్నించగా, దాదాపు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్‌వైజర్ల లింక్‌ను జతపరుస్తూ, వివరాల ను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని అన్నారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్‌లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. త్వరితగతిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, శిక్షణ సందర్భంగా సూచించిన అంశాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. అనంతరం కిష్టాపూర్ గోటూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో సన్న, దొడ్డు రకం ఏ మేరకు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. సన్నారకం వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ 48 గంటల్లో ఇస్తుందని తెలిపారు. రైతులు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. అనంతరం కలెక్టర్ ధన్వాడలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంను నాణ్యతగా వండిపెట్టాలని ఏజెన్సీ వారికి సూచించారు. పాఠశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల తీరుపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వంట ఏజెన్సీని టర్మినేట్ చేసి ఇతరులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ, డీ. ఎం. సివిల్ సప్లై అధికారి , తహసీల్దార్ తదితరులు ఉన్నారు.





తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలి..

నవ తెలంగాణ - క్రిష్ణా

రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను కంప్యూటరీకరణలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని సీపీఓఎస్ యోగానంద సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్‌లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. త్వరితగతిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు.ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్‌లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతిక పరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నమయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య , సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి, ఆపరేటర్లు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట మండలంలోని షేర్నపల్లి గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థులకు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్ మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ ఫోన్‌లో బ్యాడ్ కామెంట్స్, రాంగ్ కాల్స్, రాంగ్ మెస్సెజీలు తదితర వాటిపై షీ టీం పోలీ సులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు అండగా ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించాలని కోరారు. లేదంటే షీ టీం నం. 8712670398కు ఫోన్ చేసి సమస్యను వివరించాలని అన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగ ఉంచడం జరు గుతుందని అన్నారు. ఏహెచ్‌టీయూ మానవ అక్రమరవాణా జరగకుండా నివారించుటకు పనిచే స్తుందన్నారు. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్‌లను అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభి చారం, బాల్య వివాహం చేయించడం జరుగుతుందని, ఇలాంటివి జరగకుండా ఏహెచ్‌టీయూ పనిచే స్తుందన్నారు. జిల్లా కేంద్రం లోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. బాధిత మహిళలు భరోసా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమ్మా యిలు, మహిళలకు ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్‌ని సంప్రదించాలని షీ టీమ్ పోలీసులు కోరారు. ఈ కార్యక్రమానికి షీ టీమ్ పోలీ సులు బాలరాజు, చెన్నయ్య, భరోసా సెంటర్ టీమ్ ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ

నవ తెలంగాణ - ఊట్కూర్



యువకులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం డ్రగ్స్‌పైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ కృష్ణంరాజు హాజరై ముందుగా అంబేద్కర్ ఫోటోకు పూజతో ప్రారంభించి, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి మొదటి, రెండవ బహుమతులను ఎస్ఐ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ యువకులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని మనకు రాజ్యాంగం అనేక సౌకర్యాలు కల్పించిందని, ఈ రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఎంతోమంది మహనీయులు కలిసి మన రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం నెహ్రూ యువ కేంద్ర జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అనిల్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడానికి అలాగే విద్యార్థులు, యువకులు చెడు దారిన పడకుండా చెడు వ్యసనాలకు పోకుండా ఉండేందుకు నెహ్రూ యువ కేంద్రం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ జి మంజునాథ్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ కళాశాల ఉపాధ్యాయ బృందం, యువకులు కోరం శంకర్, నవీన్ గౌడ్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్‌ను పెంచి అమలు చేయాలి : ఎన్పీఆర్డీ

నవ తెలంగాణ - నారాయణపేట



అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు రాధమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కే. కాశప్ప , జిల్లా కోశాధికారి బాబు డిమాండ్ చేశారు. ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు ఎదుట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పింఛన్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు పైబడిందని, దివ్యాంగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెర వేర్చ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వికలా ంగులకు రూ.6 వేల పింఛన్ మంజూరు చేయాలని కోరారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 2016 వికలాంగుల పరిరక్షణ హక్కుల చట్టంతో పా టు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తులపై .. జీఎస్టీని ఉపసరించుకోవాలి

- ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం

నవ తెలంగాణ - ఊట్కూర్



నిత్యావసర వస్తువులపై జీఎస్టీని ఉపసంహరించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పులిమామిడి గ్రామంలో ఈ నెల 26న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని కరపత్రాలు, గ్రూప్ మీటింగ్లు సభలో ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాలను ఉద్దేశించి ఏఐవీ కేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చంద్రములు మా ట్లాడుతూ ప్రజలపై భారంగా ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు, రైతులు, కార్మికులు నిత్యావసర సరుకుల పెరుగుదలతో రోజుకి కొనుగోలు శక్తి పడిపోతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని అన్నారు. సామాన్యులకు భారం, సంపన్నులకు కార్పొరేట్లకు మూటలు కట్టుబెట్టే విధంగా విధానాలు ఉన్నాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు రూ.12 వేల భృతి ఇవ్వాలన్నారు. వృద్ధుల, వికలాంగుల పింఛన్‌లు రూ. 2000 నుంచి రూ. 4000,6000 లకు పెంచి తక్షణమే చెల్లించాలన్నారు . ఈపీఎఫ్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ రూ.9000 తగ్గకుండా చెల్లించాలన్నారు . కేంద్ర ప్రభుత్వం కార్మిక , రైతు, ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను సవరించి నిధులు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకుడు గణేష్, వెంకటేష్ , ప్రజలు పాల్గొన్నారు.

సకాలంలో ఉపకార వేతనాలు

- ట్రైనీ కలెక్టర్ గరీమ నరులా

నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు సకాలంలో ఉపకార వేతనాలు అందిస్తుందని నారాయణపేట ట్రైనీ కలెక్టర్ గరీమ నరులా అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల(శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల)లో ఉపకార వేతనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనీ కలెక్టర్‌తో పాటు డీఎస్సీడీఓ ఉమాపతి, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి సుదర్శన్ రావ్, కళాశాలల ప్రధానాచార్యులు నారాయణ గౌడ్, వివిధ కళాశాలల ప్రదానాచార్యులు, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది పూజారి నర్సింహులు, వసంత్ ఖలీద్ చంద్రయ్య, సైఫుద్దిన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- ఏఐపీకేఎస్, టీయూసీఐ



మక్తల్ : కేంద్రంలో మూడవసారి అధికారంలోకొచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఏఐపీకేఎస్, టీయూసీఐ నాయకులు పిలుపునిచ్చారు. మక్తల్ మండలంలోని1) దాసరి దొడ్డి, 2) వనయకుంట,3) తిరుమలాపూర్, 4) చందాపూర్, 5)ఖానాపూర్, 6) జక్లేర్, 7) పంచదేవ్ పాడు 8) పారేవుల తదితర గ్రామాలలో ఏఐపీకేఎస్, టీయూసీఐ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకుపాల్పడుతున్నదన్నారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుందని, నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం బరితెగించి జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తెగ నమ్ముతుందని విమర్శించారు. 2016లో నరేంద్ర మోడీ పార్లమెంటులో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదని అన్నారు. రైతుల డిమాండ్ ప్రకారం సీటు ప్లస్ 50 పంటలు పెట్టుబడుల ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించడం లేదన్నారు.కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు రూ.2500లు, గ్యాస్ సబ్సిడీ తదితర పథకాలు అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, నాయకులు గోపాల్, పంచాదేవ్ పాడు రాజు, వెంకటేష్ కానాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనాలు..

నవతెలంగాణ - మక్తల్

పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వల్లభాపురం క్షేత్రంలో ఆళ్లగడ్డ వేదవతి శ్రీనివాస్ , ఆళ్లగడ్డ శ్రీరాములు సరస్వతి, ఆళ్లగడ్డ లక్ష్మీనారాయణ జయశ్రీ దంపతులచే పసుపుల నది ఒడ్డున ఉసిరి చెట్టు కింద సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. కార్తీకమాసం రోజున వ్రతాలు, అన్నదానాలు చేయడం వల్ల సత్ఫలితాలు కలుగుతాయని, అందరూ సుభిక్షంగా ఉండాలని, మేలు చేరగాలని ఈ వ్రతం చేసినట్లు ఆ దంపతులు తెలిపారు. భక్తులు కార్తిక మాసంలో నది స్నానం చేసి, కార్తీకదీపం నదిలో వదిలారు. భక్తులంతా వ్రతంలో పాల్గొని , తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉసిరి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉసిరి చెట్టు కింద కార్తిక వనభోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఫ్యామిలీ, మక్తల్ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, మక్తల్ పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో..
బ్యాంగిల్ స్టోర్ గోదాం దగ్ధం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అకస్మాత్తుగా ఏర్పడ్డ షార్ట్ సర్క్యూట్ వల్ల బ్యాంగిల్ స్టోర్ గోదాం పూర్తిగా దగ్ధమైంది. పట్టణ ఎస్సై కళ్యాణ్ రావు, షాప్‌యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. పాత బస్టాండ్ సమీపంలోని రాయల్‌లాడ్జ్ దగ్గర రాజస్థాన్‌కు చెందిన గోపాల్ ముత్తూట్ ఫైనాన్స్ పై భాగంలో ప్లాస్టిక్ గోదాంను నిర్వహిస్తున్నాడు. ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో ప్లాస్టిక్ వస్తువులు నిల్వ ఉంచిన గోదాం దగ్ధమైంది. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్‌తో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే గోదాంలో ఉన్న వస్తువులు దగ్ధమయ్యాయి. రూ.20 లక్షల విలువచేసే బ్యాంగిల్స్‌తో పాటు ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్లు బాధితుడు తెలిపాడు. 20 ఏళ్ల క్రితం రాజస్థాన్ నుంచి గద్వాలలో దుకాణం నిర్వహిస్తున్నామని ఇలా అనుకోకుండా జరిగిన ప్రమాదం వల్ల తాము పూర్తిగా నష్టపోవాల్సి వచ్చిందని షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు.

దాడిని నిరసిస్తూ ..
ఆర్టీసీ కార్మికుల విధుల బహిష్కరణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఆర్టీసీ కార్మికులు సోమవారం ఉదయం నిరసన చేపట్టారు. గద్వాల పట్టణంలో ఆదివారం రాత్రి టూ వీలర్ కు బస్సు డ్రైవర్ రఫీ సైడ్ ఇవ్వలేదంటు దాడి చేసి గాయపరిచారు. సోమవారంఉదయం 7 గంటలకు ప్రవేట్ ఆర్టీసీ డ్రైవర్లు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తే ఉద్యోగాలు చేయలేమని ఆర్టిసి ప్రవేట్ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి దిగిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించి, డ్రైవర్లకు న్యాయం చేయా లని డిమాండ్ చేశారు. దాదపు 50 మంది డ్రైవర్లు వీధులకు వెళ్లకుండా నిరసన చేపట్టారు. డిపో మేనేజర్ సర్ది చెప్పడంతో విధుల్లో చేరారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - అయిజరూరల్

అయిజ మండలం ఉప్పల గ్రామం రైతు వేదిక దగ్గర అల్లంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ ఉప్పరి దొడ్డప్ప వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.సన్న రకాలకు ప్రభుత్వం రూ.500 ఇస్తుందన్నారు. రైతులు ధాన్యాన్ని తేమశాతం 17 ఉండేలా చూసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2,320 సాధారణ రకం వరి ధాన్యానికి రూ.2,300 ధర ఉంటుందని అన్నారు. అయిజ మండల అధ్యక్షుడు జయన్న, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, వ్యవసాయ అధికారి జనార్దన్, వ్యవసాయ విస్తరణ అధికారి స్వాతి, ఏపీఎం అన్నపూర్ణ కృపానద్దం, మాజీ ఎంపీటీసీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డి, కర్రెన్న , మహేష్ , కిరణ్ , మైనర్ బాబులాల్ గౌడు, గ్రామ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటిట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నీటి ట్యాంక్ నిర్మాణానికి ఎంఈఓ నల్లరెడ్డి , ఎంపీడీఓ చెన్నయ్యలు సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచినీరు తాగడానికి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం తెలుసుకొని పాఠశాల ఆవరణలో నీళ్ల ట్యాంకు నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. అతి తొందరలోనే ట్యాంక్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

మెనూ ప్రకారం..
మధ్యాహ్న భోజనాన్ని అందించాలి : ఎంఈఓ



నవతెలంగాణ - గట్టు

విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని ఎంఈఓ నల్లారెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని ఆలూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలోని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిష్టర్‌లు, విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. ఎస్ ఏఎస్ మొక్ టెస్ట్ ఎగ్జామ్ పేపర్‌ను పరిశీ లించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని, వంటగది శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకోని తీసుకొవలసిన జాగ్రత్తలు పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధానంపై సూచించారు.

జిల్లా అధికారులకు వినతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ జిల్లా కేంద్రంలో కలెక్టర్, డీఎంహెచ్‌ఓలకు వివిధ సమస్యలపై అయిజ అఖిలపక్ష నాయకులు వినతి పత్రాలను అందజేశారు. అయజ ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన మందులు లేవని, విద్యుత్ సరిగా లేదని, అలాగే ఆస్పత్రిలో శుభ్రత పూర్తిగా లోపించిందని, కనీసం రోగులకు నీటి వసతి కూడా కల్పించలేని పరిస్థితుల్లో ఉందని అన్నారు.అయిజ కొత్త బస్టాండ్‌లో ప్రయాణికులకు నీటి వసతి లేదని ప్రయాణం ప్రాంగణమంతా సీసీ రోడ్లు వేయాలని కోరారు. ఇంకా చాలా గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు లేవని వాటిని పునరుద్ధరించాలని అఖిలపక్ష నాయకులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చాకలి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దండోరా ఆంజనేయులు , హనుమంతు, కుర్వ పల్లయ్య , మధుసూదన్ గౌడ్ , జయన్న , మాల మల్లికార్జున్, స్వామీదాస్ ముని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఉలిగేపల్లె గ్రామంలోని అభయాంజనేయ స్వామి ,రామలింగేశ్వర స్వామి పునఃప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని స్వామి వార్లకు పూజలు నిర్వ హించి, వారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాడ సమితి కన్వీనర్ బుచ్చిబాబు, గ్రామా ధ్యక్షుడు ఆశన్న, తిమ్మప్ప, లక్ష్మన్న, గొర్ల తిమ్మప్ప, నేతన్న, భూపతి, నాగేష్, వీరేష్, నరసింహా నాగరాజు, అంజి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయ కులు లవన్న, విష్ణు,శ్రీనివాస్ యాదవ్, రంగస్వామి, మల్దకల్, వెంకట్రాములు, అంజి, గోపాల్, సర్వేశ్, రమేష్, వీరేష్, దొడ్డన్న పాల్గొన్నారు.



సాగుకు సన్నద్ధం

- యాసంగికి ప్రణాళిక ఖరారు..
- ప్రణాళిక ఖరారు చేసిన అధికారులు
- వరిసాగు పైనే రైతుల ఆసక్తి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వానాకాలం పంట ముగుస్తుండడంతో యాసంగిపంట ప్రణాళికను వ్యవసాయ శాఖ ఖరారు చేసింది. ఈసారి జిల్లాలో 1,29,068 ఎకరాల్లో వివిధపంటలు సాగు చేసే అవకాశాలు ఉన్నట్లు అంచనా. వరి ఎక్కువగా సాగయ్యే అవకాశం ఉండడంతో విత్తనాలు, ఎరువులను వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు. వానాకాలంలో పంట దిగుబడి అంతంత మాత్రంగానే రావడంతో రైతులు యాసంగిపై దృష్టి సారిస్తున్నారు. చెరువులు,కుంటల్లో నీళ్లు ఉండడం, బోరు బావుల్లో పుష్కలంగా నీరు ఉండటంతో రైతులు పంటలను సాగు చేసేందుకు మొగ్గు చూయిస్తున్నారు. ఈ సారి యాసంగిలో 60, 256 ఎకరాల్లో వరి, 3,402 ఎకరాల్లో జొన్న, 19,272 ఎకరాల్లో వేరుశనగతో పాటు తదితర పంటలు సాగు చేసేందుకు సిద్ధమ వుతున్నారు. విత్తనాలపై వ్యవసాయం శాఖ ఒక అంచనాకు వచ్చింది. 15,066 క్వింటాళ్ల వరి, 136 క్వింటాళ్ల జొన్నలు, 1,927 క్వింటాళ్ల మొక్కజొన్న, 3,432 క్వింటాళ్ల శనగ, 416 క్వింటాళ్ల మినుములతోపాటు ఇతర విత్తనాలు రైతులకు అవసరం అవుతుందని గుర్తించారు. యాసంగిలో రైతులకు అవసరమయ్యే ఎరువులు యూరియా 10,220 మెట్రిక్ టన్నులు, డీఏపీ 4,790 మెట్రిక్ అవసరం అవుతాయని, ఇం దుకు అన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ అధికా రులుపేర్కొంటున్నారు. రైతులు రబీలో వరి సాగు పైనే ఆసక్తి చూ యిస్తున్నారు. దీంతో సాగునీటి వనరులున్న మండలాల్లో ఇప్పటి నుంచే రబీ పంటల సాగు ప్రారం భమైంది. ఈ సారి ఖరీఫ్ కంటే రబీలో వేరుశనగ పంట విస్తీర్ణం పెంగనుంది. 19 వేల ఎకరాల్లో వేరుశనగ సాగు చేయనున్నారు. ఖరీఫ్‌లో ఎడతెరిపీ లేకుండా వర్షాలు కురవడంతో చాలా చోట్ల పంట దెబ్బ తింది. తెగుళ్లు సోకి పంటదిగుబడి 30 శాతం తగ్గింది. వేరుశనగలో తాలు శాతం ఎక్కువగా ఉండడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. వరి 1,38,500 ఎకరాలు, వేరు శనగ 19 వేల ఎకరాలు, మినుములు 14 వేలఎకరాలు, మొక్కజొన్న 700 ఎకరాలు, శనగలు550 ఎకరాలు, జొన్నలు 500 ఎకరాలు, చెరకు, ఆముదాలు, ఉలవలు, పొగాకు, రాగులు.కందులు తదితర పంటలు 730 ఎకరాల్లో సాగుచేసే అవకాశం ఉంది.



ఎరువులు, విత్తనాలు సిద్ధం ..

ఈ సారి యాసంగికి రైతులు ముందుస్తుగా రెడీ అవుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు రెడీ చేస్తున్నాం. వానాకాలంలో పంట దిగుబడి తగ్గిన మాట వాస్తవమే. ఈ సారి బోరు బావులతో పాటు కుంటలు చెరువుల కింద యాసంగిలో పంటలు సాగయ్యే అవకాశాలు ఉన్నాయి.

- సక్రియా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి, జోగులాంబ గద్వాల.



ప్రజావాణికి 45 ఫిర్యాదులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు అందా యి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనా రాయణ, నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరయ్యే బెస్ట్ అవేల్‌బుల్ సీట్ల సంఖ్య పెంచాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ పరం జ్యోతి, కర్రెప్ప డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో అల్లంపూర్ నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గం అని దళిత కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, జనాభాకు సరిపడా సీట్లు కేటాయించడం లేదనిఅన్నారు. గద్వాల అల్లంపూర్ రెండు నియో జకవర్గాలలో నిరుపేదలు ఎస్సీ ఉప కులాలకు సంబంధించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని , గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రులు బెస్ట్ అవేల్‌బుల్ సీట్ల కోసం రాజకీయ నాయకుల పైరవీ కారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సీట్ల కోసం వేలాదిమంది విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు 100 సీట్లు మాత్రమే కేటాయించడంతో చాలామంది నిరుపేద దళిత యువతీ, యువకులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు.కార్పొరేట్ స్కూళ్లలో పిల్లలను చదివించే ఆర్థిక స్తోమత దళిత నిరుపేద కుటుంబాలకు లేదని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు 300సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇతర జిల్లాలలో నియోజకవర్గం ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సీట్ల సంఖ్య పెంచుకోవడం చేస్తున్నారని, మన జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రభు త్వం దృష్టికి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసు కెళ్లి జిల్లాకు సీట్ల సంఖ్య పెంచడం కోసం ప్రయత్నం చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ సంతోష్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ , ఆంజనేయులు , సహాయ కార్యదర్శి రాజు , మారెన్న , మధు , జే రాజు , ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ కళాశాల అకాడమిక్ బిల్డింగ్‌ను ప్రారంభించాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పీజీ కళాశాల అకాడమిక్ బిల్డింగ్‌ను ప్రారంభించి తరగతులు నిర్వహించాలని బీ.ఆర్.ఎస్.వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య కోరారు. జిల్లా కేంద్రంలోని గద్వాల పీజీ సెంటర్‌కి వీసీ జీఎన్ శ్రీనివాస్ విచ్చేసిన సందర్భంగా సమస్యల పై బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వీసీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ తక్షణమే పీజీ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, రెగ్యులర్ మెస్ ఓపెన్ చేయాలని, కాలేజీ ఐడీ కార్డులను తక్షణమే అందజేయాలని కోరారు. తరగతులు గదులు లేకపోవడం వల్ల విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉన్నదని, ఇప్పుడు నిర్మాణంలో చివరి దశలో ఉన్న అకాడమిక్ బిల్డింగ్‌ను త్వరగా పూర్తిచేసి తరగతులను నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త కోర్సులు తీసుకు రావడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని, తరగతి గదులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదని, తక్షణమే కొత్త బిల్డింగ్ ను ప్రారంభించాలన్నారు. కొత్త కోర్సులైన ఆర్గానిక్ కెమిస్ట్రీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, ఎన్విరాన్మెంటల్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ లను ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ కాలేజీ అధ్యక్షుడు ఓంకార్, మాధవ్ కమిటీ సభ్యులు బాలు, దివ్యభారతి, మణిత, కోటేష్, హరిత, జాన్ మౌనిక, శ్రావణి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవతెలంగాణ - ధరూరు

మండలంలోని మన్నపురం ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు పరిశీలించారు. ఇందులో భాగంగా మొదటిగా ఇప్పుడు అత్యంత క్లిష్ట సమస్యగా ఉన్న పాఠశాలలో సమస్య మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. బియ్యాన్ని వంట ఏజెన్సీ వారితో పక్కకు తీయించి వాటిలో పురుగులు ఉన్నాయా లేదా అని పరిశీ లించారు. వండిన తర్వాత కూడా వండిన అన్నాన్ని పరిశీలించారు. ఎఫ్ ఎల్ ఎన్, పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.





శుభకార్యాల్లో..బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని పెద్దపాడు గ్రామంలో తోటరాములు తమ్ముని బిడ్డ నామకరణ మహోత్సవానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు బసు హన్మంతు నాయ కుడు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గద్వాల పట్టణంలోని కొత్త హౌసింగ్ బోర్డ్ నందు బిల్డర్ కే.రామకృష్ణ నూతన గృహప్రవేశానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మోనేష్, బాసు గోపాల్, తిమ్మప్ప గౌడ్, కృష్ణ, రాముడు, కామేష్ ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్

నవతెలంగాణ - మల్దకల్



బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రా మంలో అంబేద్కర్ యూత్ అసోసి యేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగంను అమలు చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. భారత రాజ్యాం గమే ఎజెం డాగా పార్టీ పనిచేస్తుందని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే,చత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురు, పెరియార్, డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ ఆశయంతో పని చేస్తుందన్నారు. దేశంలోని అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధి ,కారమేనని డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ మాటలతో చైతన్యవంతమై మాన్యశ్రీ కాన్సీ రామ్ బీఎస్పీని ఏర్పాటు చేశారని అన్నారు. మహనీయుల ఆశాయాలతో ఏర్ప డిన పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాంతి రాజు, భాస్కర్, సునీల్, సతీష్, అనిల్, సందీప్, చందు, మధు, రామన్న, నితిన్, ప్రసన్న, రంజిత్, వంశీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ అభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్

నవతెలంగాణ- అలంపూర్



అలంపూర్ అభివృద్ధికి సహకరించాలని అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవిని కోరారు. సోమవారంహైదారాబాద్ లోని పురపాలక పరిపాలన కార్యా లయ ంలో కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ ము న్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఎ) టీకె. శ్రీదేవి కలిశారు. ఈ సందర్భంగా అలంపూర్ మున్సిపాలిటీలో పెండి ంగ్‌లో ఉన్న రోడ్లు, ఇంటీగ్రిటేడ్ మార్కెట్, డివైడర్ ఎనులు పూర్తి చేసే ందుకు సహకరించాలని, పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించే విధంగా కృషి చేయా లన్నారు. అందుకు సీడీఎంఎ శ్రీదేవి స్పందిస్తూ తనవంతు సహకారం అందిస్తానని,త్వరలో అలంపూర్‌కు వస్తానని హామీ ఇచ్చారని చైర్‌పర్సన్ తెలిపారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఇటిక్యాల - నవతెలంగాణ

ఎర్రవల్లి మండలంలోని జింకలపల్లి గ్రామంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మహిళా సంఘం సభ్యులతో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, కొప్పుల లక్ష్మి నారాయణ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సన్నరకాలకు బోనస్ రూ.500లు తేమశాతం 17 ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2320లు, సాధారణ రకం వరి ధాన్యానికి రూ. 2300లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంది స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి సాగర్, అలంపూర్ వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ రుక్మానంద రెడ్డి , జింకలపల్లీ మాజీ సర్పంచ్ ఈదాన్న అగ్రికల్చర్ ఆఫీసర్లు , మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కురువ సంఘం ..
మండల అధ్యక్షుడిగా భగవంతు

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన భగవంతు మండల కురువ సంఘం అధ్యక్షు లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మల్దకల్ మండల కురువ కులస్తు లందరూ శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా భగ వంతు మాట్లాడుతూ కురువ సంఘా నికి ఏకగ్రీవంగా ఎన్నుకు న్నందుకు మల్దకల్ మండల కురువ సంగం కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు . నాపై పెట్టిన నమ్మకానికి వమ్ము చేయనని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య దళారీల చేతుల్లో మోస పోకుండా ప్రభుత్వమే నేరుగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఇబ్బందులు కలగకుండాచూస్తుందని ఆయన అన్నారు. రైతులు ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



చెరువులో పడి వృద్ధుడు మృతి

నవతెలంగాణ- బిజినేపల్లి



, మూడు రోజుల క్రితం నుంచి కనబడకుండా పోయిన సత్తయ్య (60). వృద్ధుడు గంగారం గ్రామం లోని పెద్ద చెరువులో శవమై తేలాడు. స్థానికులు సోమవారం తెలిపిన వివరాల మేరకు మండలంలోని మహదేవునిపేట గ్రామానికి చెందిన మృత డు పక్కనే గంగారం గ్రామంలోని పెద్ద చెరువులో గుర్తు తెలియని శవం నీటిలో తేలిందని అటుగా పొలానికి వెళ్తున్న రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడి చేరుకున్న పోలీసులు శవాన్ని బయటకు తీయగా మహదేవునిపేట గ్రామానికి చెందిన సత్తయ్య గుర్తించి బంధ వులకు సమాచారం ఇచ్చారు. శవ పంచానామా చేసి బంధువులు శవాన్ని అప్పగించి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్ తో బ్యాంకుల్ స్టోర్ గోదాం దగ్ధం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అకస్మాత్తుగా ఏర్పడ్డ షార్ట్ సర్క్యూట్ వల్ల బ్యాంగిల్ స్టోర్ గోదాం పూర్తిగా దగ్ధమైంది. పట్టణ ఎస్సై కళ్యాణ్ రావు, షాప్ యజమాని తెలిపిన వివరాల ప్రకారం పాత బస్టాండ్ సమీపంలోని రాయల్ లాడ్జ్ దగ్గర రాజస్థాన్ కు చెందిన గోపాల్ ముత్తూట్ ఫైనాన్స్ పై భాగంలో ప్లాస్టిక్ గోదామ్ ను నిర్వహిస్తున్నాడు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల ప్లాస్టిక్ వస్తువులు నిల్వ ఉంచిన గోదాం దగ్ధమైంది. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే గోదాంలో ఉన్న వస్తువులు దగ్ధమయ్యాయి. రూ.20 లక్షల విలువచేసే బ్యాంగిల్స్ తో పాటు ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్టు బాధితుడు తెలిపాడు. 20 ఏళ్ల క్రితం రాజస్థాన్ నుంచి గద్వాలలో దుకాణం నిర్వహిస్తున్నామని ఇలా అను కోకుండా జరిగిన ప్రమాదం వల్ల తాము పూర్తిగా నష్టపోవాల్సి వచ్చిందని షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు.



ఏడు రోజులు..5వేల మందికి చికిత్స

- 3 వేల మందికి కళ్ళద్దాల పంపిణీ
- సుమారు రూ.80 లక్షలతో వైద్య పరీక్షలు
- విజయవంతంగా కొనసాగుతున్న... శాస్త్ర చికిత్సలు
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ బి టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బధ్యానాథ్ చౌహాన్ సందర్శన
- నిరుపేదలకు బాసటగా నిలుస్తూ..
- నిస్వార్థంగా సేవలు చేస్తున్న..
- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం: ఎక్సైజ్ సీఐ బధ్యనాద్ చౌహాన్
- ముగిసిన ఉచిత కంటి పరీక్షలు



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఐక్యత ఫౌండేషన్, శంకర నెత్రాలయ చెన్నై వారి ఆధ్వర్యంలో అమనగల్ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్రి నాయక్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేదలకు బాసటగా నిలుస్తూ నిస్వార్థంగా సేవలు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్-సి.ఓ.ఓ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సేవలు అమోఘమన్నారు. నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఇంత అత్యాధునిక టెక్నాలజీ తో కంటి పరీక్షలు నిర్వహించి,కంటి అద్దాలను కూడా అందించడం చాల గొప్ప విషయమయన్నారు.ఫౌండేషన్ సేవలు ఇంకా గొప్పగా కొనసాగాలని కొనియాడారు...అదే విధంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ...మూడు రోజులుగా కంటి శుక్లాల ఆపరేషన్లు కొనసాగుతున్నాయని ఇప్పటి వరకు 162 మంది పేషంట్లు కంటి శుక్లాల ఆపరేషన్ సెలెక్ట్ చేయగా..386 మంది పేషంట్లకు విజయవంతంగా సర్జరీ పూర్తిచేశామన్నారు.ఇంకా మిగితా పేషంట్లుకు 27 తారీఖు బుధవారం వరకు విడతలవారిగా ఆపరేషన్లు ప్రక్రియ కొనసాగుతుందని...ఉచిత కంటి శిబిరంల్లోఈరోజుతో సుమారు 5000 మందికి పైగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వీరిలో 4300 మంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా...దాదాపు 3000 మందికి పైగా పేషంట్లు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బధ్యా నాథ్ చౌహాన్ ,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,కొండల్ యాదవ్,రమేష్ నాయక్, మల్లయ్య,శేఖర్,యాదయ్య,శ్రీపతి, శ్రీను,మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.







ఈజీఎస్ సీనియర్ మెట్లను ఎఫ్ఎలుగా నియమించాలి

- ఈజీఎస్ సీనియర్ మెట్ల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు
- వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం 100 రోజుల పనులను కల్పించాలి
- సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకొవాలి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఈజీఎస్ సీనియర్ మెట్లను ఎఫ్ఎలుగా నియమించాలి సీనియర్ మెట్ల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా జరుగుతున్న పనులను, కొత్త గ్రామ పంచాయతీలలో నిరుద్యోగులుగా ఉన్న యువతీ యువ కులు వ్యవసాయ కూలీలకు పనులను కల్పిస్తూ వారి సమాచారాన్ని నిరంతరం ఈజిఎస్ మండల, జిల్లా అధికారులకు చేరవేస్తూ పనులు చేస్తున్నటువంటి సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడి ఏడు సంవత్సరాల పూర్తి కావస్తున్న ఆ కొత్త గ్రామ పంచాయతీలలో వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం 100 రోజుల పనులను కల్పిస్తూ ఏమాత్రం కూలీల నుంచి ప్రతిఫలం ఆశించకుండా పోయిందన్నారు. ప్రభుత్వ నుండి కూడా ఇప్పటివరకు ఎటువంటి గౌరవ వేతనం కల్పించకున్న నిరుద్యోగులుగా ఉన్న యువతి యువకులం మేము సేవలను అందిస్తూ ఉన్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొత్త గ్రామపంచాయతీలలో పనులు చేస్తున్న సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకొని ఉపాధి అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెట్ల జిల్లా ఉపాధ్యక్షులు యు రాజు, ఎం ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.